విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 23, సెప్టెంబరు 2025

ఓట్ చోరీ గద్దె చోరీ .. నినాదంతో కాంగ్రెస్ సంతకాల సేకరణ

విశాలాంధ్ర గుంతకల్లు: రాహుల్ గాంధీ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం గుంతకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ ఆఫీస్ ముందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓట్ల దొంగ గద్దెదిగు సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణము అధ్యక్షులు తగరం రామాంజ నేయులు అధ్యక్షతన ఓట్ చోరీ గద్దె చోరీ అనే నినాదంతో గుంతకల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి మున్సిపల్ ఆఫీస్ ముందు సంతకాల సేకరణ వేదిక దగ్గరకు ర్యాలీగా రావడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్ సమన్వయకర్త ప్రభాకర్ మాట్లాడుతూ మోడీ చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేశారు.

గత మూడు పర్యాయాలు కూడా నరేంద్ర మోడీ మోసంతోనే గద్దెనెక్కడం జరిగింది ఈ నరేంద్ర మోడీకి మోసం చేయడమే తప్ప ప్రజలకు మంచి చేయడం జరగదు గత పది సంవత్సరాల నుంచి కూడా జీఎస్టీ 18 28 శాతం బాది సుమారు 55 లక్షల కోట్ల రూపాయలు ప్రజల సొమ్మును దోచుకొని ఇప్పుడు అంటూ ఐదు శాతం 12 శాతం నేను పెట్టాను జీఎస్టీ ప్రజలకు ఎంతో సహాయం చేస్తున్న అని మాయమాటలు చెప్పడం ప్రజలందరూ కూడా గమనిస్తున్నారని అన్నారు రాబోయే రోజుల్లో మోడీకి గుణపాఠం చెప్పి గద్దె దించడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మీనారా యణ, మాజీ టౌన్ ప్రెసిడెంట్ షేక్, మహబూబ్ బాషా, స్టేట్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ యూసఫ్ ఖాన్, జిల్లా జనరల్ సెక్రెటరీ పోలికి రామచంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు పుల్లన్న, మైనార్టీ నాయకులు రహంతుల్లా, మండల అధ్యక్షులు విజయమోహన్ రెడ్డి, కిసాన్ సెల్ తిమ్మారెడ్డి, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షులు రవికుమార్, గుమ్మనూర్ ఓబులేసు, మస్తానప్ప, తయిదాసు, మల్లేష్, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సువర్ణ, గుంతకల్లు పట్టణ మహిళా అధ్యక్షురాలు దీప్తి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ కులాల జనాభా ప్రాతిపదికన కులగణన చేపట్టాలి..

27న రౌండ్ టేబుల్ సమావేశం

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం: బీసీ కులాల జనాభా ప్రాతిపదికన జన గణనలో కుల గణన చేపట్టాలని ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ ఎన్జీవో హెూంలో సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డిలు పిలుపునిచ్చారు. సోమవారం నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని గత స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులు బీసీలు కోల్పోయారని పేర్కొన్నారు. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టడం వలన ఏపి కులాలు ఎంతమంది ఉన్నాలనే విషయం అధికారికంగా లెక్క తేలిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు స్థానిక సంస్థలలో ఎన్నికలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదించారు. గవర్నర్ ఆ బిల్లును ఆమోదించారన్నారు. అయితే మన రాష్ట్ర ప్రభుత్వం బీసీలను ఎన్నికల సందర్భంగా జపం చేస్తూనే మరోవైపు కులగణనను చేపట్టడానికి ముందుకు రావడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వెనుకబడిన కులాల హక్కులను సాధించుకోవడానికి ఈ నెల 27న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కుల సంఘాలను ఆహ్వానించి రౌండ్ టేబుల్ ద్వారా కార్యాచరణ చేపట్టి రాష్ట్ర ప్రభుత్వంపైన ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, బి.రమణయ్య, మల్లికార్జున, చెన్నప్ప యాదవ్, పెద్దయ్య,మేకల రమేష్, ఈ. కుళ్లాయిస్వామిలు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి

విశాలాంధ్ర-తాడిపత్రి: రహదారులకు నిధులు మంజూరు చేయాలని సోమవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో చాలా ప్రాంతాలలో గత ప్రభుత్వం రహదారులు మరమ్మత్తులు కానీ, కొత్త రహ దారులు ఏర్పాటు చేయడంలో విఫలం కావడంతో ప్రయాణం చేయాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రని తెలిపారు.. ఉప ముఖ్యమంత్రి స్పందిస్తూ తొం దరలోనే రహదారుల నిర్మాణానికి, మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జెసి. నాగిరెడ్డి తాగునీటి పథకంలో వాటర్ ఫ్లో మీటర్స్ ఏర్పాటు చేసిన విధానాన్ని ఆరా తీశారు.

సందడి చేసిన సినీ యాక్టర్ నిధి అగర్వాల్

కాసం ఫ్యాషన్ స్టోర్ను ప్రారంభించిన నిధి అగర్వాల్, గుమ్మనూరు నారాయణస్వామి

విశాలాంధ్ర గుంతకల్లు : స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు లో స్మార్ట్ గోపా టవర్స్లో ఏర్పాటు చేసిన నూతన 19వ కాసం ఫ్యాషన్ స్టోర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా సినీ యాక్టర్ నిధి అగర్వాల్, గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాసం ఫ్యాషన్ స్టోర్ ని పట్టణంలో ఏర్పాటు చేయడం, ఈ ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందినీ అన్నారు.తక్కువ ధరలో మన్నికైన, నాణ్యతమైన దుస్తువులను ప్రజలకు అందించడం కాసం ఫ్యాషన్ ప్రత్యేకత అని అన్నారు. గుంతకల్ ఇన్చార్జ్ గుమ్మలూరు నారాయణస్వామి మాట్లాడుతూ షోరూంలో స్థానిక నిరుద్యోగ యువతీ యువకులను పనిచేయుటకు స్థానం కలిగించి నందుకు స్టోర్ నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి పెద్ద పెద్ద మంచి స్టోర్లు నాణ్యమైన వస్తువులు అందిస్తున్న స్టోర్ ను మనం ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మొక్కన్నగారి గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్న చౌదరి, బండారు ఆనంద్, డాక్టర్ పత్తి హిమబిందు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఫజలు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ తలారి మస్తానప్ప, కూటమి నాయకులు, కాసం ఫ్యాషన్ స్టోర్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి .. కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర-అనంతపురం టౌన్ : జిల్లాలో అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగ, సిబ్బంది అంకిత భావం కలిగి సమన్వ యంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు.సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం పి జి ఆర్ ఎస్ కు 540 అర్జీలు వచ్చాయని వాటితో పాటు గతంలో వచ్చిన ఏవైనా పెండింగు ఉన్నవాటిని క్లియర్ చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ, డిఆర్ఓ మలోలా, తదితరులు హాజరయ్యారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లాలో ఒకటిగా నివేదికలు రావడం ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి స్వీకరించే అర్జీలను మండల డివిజన్, స్థాయి అధికారులు కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దు

విశాలాంధ్ర బెలుగుప్ప : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి సూచించారు మండలంలో బెలుగుప్ప తాండ శిర్పి గ్రామాలలో సోమవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు కార్యక్రమంలో భాగంగా స్వస్థ నారి శశక్తు పరివార్ అభియాన్లో భాగంగా డాక్టర్ కార్తీ కుమార్రెడ్డి మహిళలకు వైద్య పరిధిలో నిర్వహించి తీసుకోవా ల్సిన జాగ్రత్తల గురించి వివరించారు 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒకరికి మీ ఇంటి దగ్గరికి వచ్చి క్యాన్సర్ నుండి రక్షణ కోసం ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే రోగాలు బారినపడకుండా ఉంటారని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కార్తీ కుమార్ రెడ్డి టిడిపి నాయకుడు జిల్లా కార్యదర్శి బి.మల్లికార్జున సూపర్వై జర్ వెంకటరమణ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

కన్యకా పరమేశ్వరికి వెండిగొడుగు వితరణ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పెద్ద బజార్, అమ్మవారి శాల వీధిలో వెలిసిన కన్యకా పరమేశ్వరి అమ్మవారికి జైశ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ సోమవారం వెండి గొడుగు వితరణ చేశారు. మొదటగా అమ్మవారి శాల కమిటీ సభ్యులు శ్రీరాముల పేట కాలనీలో ఉన్న నిచ్చెనమెట్ల రాధాకృష్ణను సత్కరించి, రాధాకృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి వెండి గొడుగు చేత పట్టుకుని మేలతాళాలతో అమ్మవారి శాల వద్దకు చేరుకున్నారు. నిచ్చెన మెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ తన తండ్రి నిచ్చెన మెట్ల సుబ్రహ్మణ్యం 2010లో మూడు కేజీల వెండి గొడుగు కన్యక పరమేశ్వరి దేవికి వితరణ చేశారని, ఆ గొడుగు పాతబడ్డంతో నిచ్చెనమెట్ల రాధాకృష్ణ అయిన నేను తన భార్య విజయమనితో కలసి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సురేంద్రనాథ్కు 48 వేల విలువచేసే నాలుగు కేజీల వెండి గొడుగును దేవికి వితరణ చేశామన్నారు.ఈ కార్యక్రమం లో కుమారుడు విష్ణురంజన్, కోడలు చందన మనవడు రాగదృవ్ కూతురు హరిణి అల్లుడు సత్యమయ్య మనవరాలు వ్యావృతి జైశ్రీరామ్ భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు పూర్తి స్థాయిలో యూరియా అందించాలి

సీపీఐ రైతు సంఘం నాయకుల డిమాండ్

విశాలాంధ్ర, కూడేరు : మండలంలో రైతులకు పంపిణీ సేస్తున్న యూరియాను పూర్తి స్థాయిలో అందించాలని రైతు సంఘం మండల కార్యదర్శి రమణ, సీపీఐ మండల సహాయ. కార్యదర్శి మాలరాయుడు డిమాండ్ చేశారు. సోమవారం వారు కూడేరు లో విలేకరుల సమావేశంలో వారు మాట్లుడుతూ యూరియా సకాలంలో అందరికీ అందక పోవడంతో రైతులు పెర్టిలైజర్ షాప్లను ఆశ్రయించి అధిక మొత్తానికి కొనగోలు సేస్తున్నరన్నారు. దింతో రైతులు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు.. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు పూర్తి స్థాయిలో యూరియా అందించాలని డిమాండ్ సేశారు లెనిసో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం సేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సంజీవపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులకు రిమాండ్

విశాలాంధ్ర, పామిడి : పామిడి పట్టణంలో షాది ఖానా వెనుకల బెస్తవీధిలో నివాసం ఉంటున్న బెస్త సుధాకర్ (45) అనే ఐచర్ లారీ డ్రైవర్ తన భార్య మీనాక్షితో ప్రతిరోజు మద్యం సేవించి గొడవపడేవాడు. గత బుధవారం రాత్రి కూడా సుధాకర్ మద్యం మత్తులో ఇంటికి వచ్చి భార్యతో గొడవపడ్డాడు. తండ్రి ప్రవర్తనతో తీవ్ర కోపానికి గురైన కుమారుడు ప్రకాష్ 17వ తేదీ మీనాక్షి, మహబూబ్ బాషా అక్కడే ఉన్న రోకలి కట్టెతో సుధాకర్ తలపై బలంగా కొట్టాడు. తీవ్ర రక్త గాయంతో సుధాకర్ అక్కడికక్కడే మరణించాడు. పామిడి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తల్లి మీనాక్షి, కుమారుడు ప్రకాష్ మరో వ్యక్తి అయిన మహబూబ్ బాషాను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించిందని తెలిపారు.

అన్యాయం చేయకండి..మహాప్రభు

విశాలాంధ్ర కళ్యాణదుర్గం టౌన్ గత కొన్ని సంవత్సరాలుగా ఆర్డిటి ఆసుపత్రికి అనుకుని చిన్న తోపుడుబండ్లపై వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మాకు న్యాయం చేయాలని కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఆర్డిటిని నమ్ముకుని చిరు వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి మున్సిపల్ అధికారులు నోటీసులు పంపించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఆసుపత్రికి వచ్చే రోగులకు కానీ, ప్రజలకు గాని ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్నామన్నారు. మూడు నెలల క్రితం మున్సిపల్ అధికారులు నోటీసులు 20 కుటుంబాలు సిపిఐ నాయకులను సంప్రదించగా మున్సిపల్ మాట్లాడి న్యాయం చేశా రన్నారు. తిరిగి నిన్నటి దినం మరలా నోటీసులు ఇచ్చారన్నారు. ఉన్నపలంగా తొలగిస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు.

అధైర్య పడకండి అండగా సిపిఐ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : మున్సిపాలిటీ పరిధిలో తోపుడు బండ్ల పై ఆధారపడి జీవనం సాగించే, ప్రతి కుటుంబం అధైర్యపడకుండా ఉండాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధి అవకా శాలు లేక కుటుంబ పోషణ భారమై గత్యంతరం లేక తోపుడు బండ్లు పెట్టు కుని కుటుంబాలను పోషించుకుంటుంటే నిబంధనల పేరుతో అధికారులు నోటీసులు ఇవ్వడం తగదన్నారు. సీపీఐ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీలు

విశాలాంధ్ర, ఉరవకొండ : 28వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అంతర్ జిల్లాల సెపక్తక్రా పోటీలు సోమవారం ముగిశాయి. పోటీలు ఉరవకొండలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంట్రల్ హైస్కూల్లో రెండు రోజులపాటు జరిగాయి. 17 జిల్లాల నుంచి బాల బాలికలు పాల్గొనగా సోమవారం చివరి రోజు బాలుర ఫైనల్స్లో కృష్ణా, అనంతపురం జిల్లా జట్లు తలపడగా కృష్ణా జిల్లా విజయం సాధించింది. బాలికల ఫైనల్ మ్యాచ్లో కృష్ణా, అనంతపురం జిల్లాల మధ్య జరగగా ఫైనల్ మ్యాచ్లో కృష్ణాజిల్లా విజయం సాధించింది. రాష్ట్ర సెపక్ తక్రా కార్యదర్శి జి.శ్రీనివాసరావు జిల్లా సెపక్తక్రా సంఘం చైర్మన్ సప్తగిరి మల్లికార్జున ప్రెసిడెంట్ షాహిన్, ఎస్కెఆర్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఎర్రిస్వామి నాయుడు, ఎన్కే ఆర్సి సభ్యులు గోవిందు, బొక్కసం రాజశేఖర్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

5న భక్త కనకదాసు విగ్రహం ప్రతిష్ఠ

విశాలాంధ్ర కనేకల్ : అక్టోబర్ 05న తిరుపతిలో జరిగే కనకదాసు విగ్రహావిష్కరణకు కురుబ కులస్తులందరూ పెద్దఎత్తున హాజరు కావాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని వీరనాగమ్మ కట్ట వద్ద పోస్టర్ల విడుదల కార్యక్రమం నిర్వహించారు. కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్కే మల్లికార్జున, మండల సంఘం అధ్యక్షుడు ఆలూరు చిక్కన్న, పట్టణ అధ్యక్షుడు తిప్పేస్వామి నాయకులు పాల్గొన్నారు.

జీఎస్టీ తొలగింపు పట్ల సంబరాలు..

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం: వ్యక్తిగత జీవిత పాలసీలు, ఆరోగ్య బీమా పాలసీ లపై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీని ఉపసంహరించిన సందర్భంగా సోమవారం అనంతపురం ఎస్ఐసీ కార్యాలయంలో బీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ) ఆధ్వర్యంలో ఆఫీసు సిబ్బంది, ఏజెంట్లు పాలసీ దారులు కేక్కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మధు బాబు మాట్లాడుతూ భారత ప్రభుత్వం పేద మధ్యతరగతి పాలసీదారులకు జీఎస్టీని తొలగించడం వలన చాలా లాభం చేకూరుతుందని తెలిపారు. కడప డివిజన్ లియాఫి గౌరవాధ్యక్షులు ఎన్.తిరుపతయ్య మాట్లా డుతూ పాలసీదారుల పైన జీఎస్టీని తొలగించాలని బోనస్ను పెంచాలని అనేక ఉద్యమాలు లియాఫీ ఆధ్వర్యంలో చేపట్టామని, దేశవ్యాప్తంగా ఉన్న ఎంపీలు, రాజ్యసభ సభ్యులకు విన్నవించామని, ,2025 మార్చిలో లియాఫీ ఆధ్వర్యంలో లక్షలాది మంది ఏజెంట్లతో ఢిల్లీలోని "జంతర్ మంతర్" దగ్గర పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిం దన్నారు. కడప డివిజన్ లియాఫీ కార్యదర్శి కె.వెంకటే శులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి పాలసీదారులపైన జీఎస్టీని ఉపసం హరించుకోవడం హర్షించదగ్గ విషయమని..ప్రతి పౌరుడు ఎల్ఐసి పాలసీని తీసుకొని తమ కుటుంబాలకు భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మనోరణి, రమల్ నాయక్, అభివృద్ధి అధికారి అజయ్ కుమార్, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకుడు సూరిబాబు, లియాఫీ నాయకులు వేణుగోపాల్, శ్రీనివాసులు, వెంకటేశులు,ధనుంజయ, బాలం భాస్కర్, రామకృష్ణ, ఆంజనేయులు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ మ్యాప్ రీడింగ్‌లో దేశంలో జేఎన్‌టీయూ ఆరవ స్థానం

విశాలాంధ్ర-జేఎన్టియుఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ అనంతపురం కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ఎన్సిసి విద్యార్థులు అఖిల, నఫీయా మ్యాప్ రీడింగ్ ఓవరాల్ ఛాంపియన్షిప్లో దేశంలోనే ఆరవ స్థానాన్ని కైవసం చేసుకొని విజయభేరి మోగించారు. ఎన్ సి సి క్యాడేట్స్ సినియర్ అండర్ ఆఫీసర్ కె.ప్రణతి కంప్యుటర్ సైన్సు విభాగం, కేడెట్ కె.ఎం.అఖిల సివిల్ విభాగం, సర్జెంట్ బి.సౌజన్య ఎలక్ట్రానిక్ అండ్ కమ్యునికేషన్ విభాగం, కేడెట్ పి.నఫీయా ఈ ఈ ఈ విభాగం విద్యార్థులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ తరఫున ఆల్ ఇండియా థల్ సైనిక్ క్యాంప్-2025 ప్రతినిధు లుగా ఎంపికై ప్రదర్శన ఇచ్చారు. ఈ ఘనత సాధించడానికి 70 రోజులపాటు బ్రహ్మణపల్లి, అనంతపురంలో నిర్వహించిన ఏడు ఎంపిక శిబిరాల్లో కఠినమైన శిక్షణ, పట్టుదలతో ముందుకు వచ్చారు. ప్రణతి, సౌజన్య దూరం నిర్ణయించడం, ఫీల్డ్ సిగ్నల్స్ విభాగంలో పాల్గొన్నారు. విజేతలను సోమవారం పరిపాలన భవనంలో వీసీ ఛాంబర్లో ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.వసుంధర, అసోసియేట్ ఎన్సి సిఆఫీసర్ కెప్టెన్ డా.విద్యార్థులను అభినందించారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర, బొమ్మనహల్.. మండలంలోని సింగేపల్లి గ్రామంలో కురుబమోహన్(40) తరచూ మద్యం తాగి ఉన్న ఆస్తులను అమ్ముకున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు మద్యం మానవేయాలని హెచ్చరించగా మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆదివారం అపార స్థితిలో ఉండగా గుర్తించి బళ్లారి ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 7 గంటలకు మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించారు. మృతుడు భార్య గీతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నబీరసూల్ తెలిపారు .

రైతులకు అందుబాటులో యూరియా

విశాలాంధ్ర-నార్పల : మండలలో రైతులకు ఇబ్బంది లేకుండా 87 టన్నుల యూరియా స్టాక్ వచ్చింది. ఇంకా యూరియా కావాల్సి వస్తే సరఫరా చేస్తామన్నారు. రైతుల అవసరాలను బట్టి చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు. వైసీపీ నాయకులు మాత్రం టీడీపీ ప్రభుత్వంపైన బురద చల్లుతున్నారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలు డ్రిప్, స్పింకర్లు , వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ద్వారా పంపిణీ జీఎస్టీని కూడా రద్దు చేశామన్నారు.వైసీపీ ప్రభుత్వంలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎరినాగప్ప, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లపల్లి కుళ్లాయప్ప, జె.విజయ్ భాస్కర్, చెన్నప నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పిఎల్ లక్ష్మీ నారాయణ, గాండ్ల రాము, నాగేంద్ర, కేశేపల్లి మోహన, శ్రీరాములు పాల్గొన్నారు.

మైక్ సెట్, లైబ్రరీ బుక్స్ వితరణ

విశాలాంధ్ర, బొమ్మనహళ్ : మండలంలోని గోవిందవాడ జడ్పీ ఉన్నత పాఠశాలకు సోమవారం రూ.60వేల విలువ చేసే మైక్సెట్, లైబ్రరీ బుక్స్లు ప్రాథమిక పాఠశాలకు మైక్సెట్ను పసిడి పంట ఫౌండేషన్ మేనేజర్ దినేష్ కుమార్, మాలతీస్ వారు వస్తువులు వితరణగా ప్రధానోపాధ్యాయుడు రాజ సూర్యుడు, రాజ్కుమార్లకు అందజేశారు కార్యక్రమంలో సీఆర్పీ భాస్కర్, పసిడి పంట ఫౌండేషన్ వర్కర్స్ భాస్కర్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

యాడికిలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

విశాలాంధ్ర యాడికి : దసరా పండుగ సందర్భంగా "యాడికి యువత" ఆధ్వర్యంలో ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ను వేములపాడు రోడ్డులోని మార్కెట్ యార్డ్ గ్రౌండ్లో టోర్నమెంట సోమవారం యాడికి సిఐ ఈరన్న చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ముఖ్య అతిధులుగా జూటూరు అబ్దుల్రజాక్, తిరంపురం నీలకంఠ, నీలూరు విశ్వనాథ్, కడ్డీల నాగేంద్ర, గుండా నారాయణ స్వామి, ఇలాహి, జనసేన సునీల్, కోదూరు నీలకంఠ రెడ్డి హాజరై క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో గెలుపోటములు సమానంగా తీసుకోవాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొం దిన వారికి విజేతకు మొదటి బహుమతి 40 వేలు, ద్వితీయ బహుమతి గా 30 వేలు, మూడో బహుమతి 20 వేలు, నాలుగో బహుమతిగా 10 వేల రూపాయలు విజేతలకు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

దోమల నివారణకు చేప పిల్లల విడుదల

విశాలాంధ్ర, విడపనకల్లు : విడపనకలు గడేకల్లు గ్రామాల్లో సోమవారం దోమల నివారణకు వర్షపు నీరు నిలువ ఉన్న ప్రాంతంలో 30 వేల గంబుస్య చేప పిల్లలను వదిలినట్లు సోమవారం విడపనకల్ ఎంఆర్ఓ రమాదేవి, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇన్చార్జి ఎంపీడీవో సత్యబాబు మండల ప్రజా పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్ విడపనకల్లు గడేకల్లు వేల్పమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శులు వసికేర మహేష్, సోమయ్య మునాఫ్, విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం పుష్ప హెల్త్ సూపర్వైజర్ కంబయ్య, ఏఎన్ఎం, ఆశ ఆరోగ్య కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ మంగళ షాపులు తొలగించాలి

విశాలాంధ్ర గుంతకల్లు : కార్పొరేట్ మంగళి షాపులను తొలగించాలని ప్రజా సంఘాల నాయకుల దాదాపు 3,000 మంది ప్రజలతో సంతకాలు చేయించిన ప్రతులను క్షవర వృత్తిదారుల డిమాండ్స్ను కలెక్టర్కు అందజేశారు. క్షవర వృత్తి దారుల సంఘం జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు, మద్దతు ఇచ్చిన కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, గుంటకల్ క్షవర వృత్తిదారుల సంఘం కార్యదర్శి సూరి, అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కోశాధికారి బ్రహ్మ. కలెక్టర్తో మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో కార్పొరేట్ మంగళ షాపుల వలన సాంప్రదాయ మంగళ వృత్తి దారుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతకల్ పట్టణం చాలా చిన్నది ఎటువంటి పరిశ్రమలు లేవు ఉపాధి అవకాశాలు కూడా లేవని.. కార్పొరేట్ మంగళ షాపులను తొలగించి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శివ, ఎర్రి స్వామి, సురేంద్ర, రంగా, సాయి, బాలకృష్ణ, బాల శంకర్, వాసు, మధు. నవీన్. తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తాగు నీరందించాలి

విశాలాంధ్ర,కూడేరు : కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు రక్షిత మంచినీరు కరువైందని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి కలెక్టర్కు విద్యార్థి సంఘం నాయకులతో& కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మనబడి నాడు నేడు పథకం కింద ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేశారన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటిని రిపేర్ కూడా చేయించలేని స్థితిలో ఉన్నదన్నారు మరుట్ల రెండవ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తాగునీటిలో పురుగులు వస్తున్నాయని.. అదేవిధంగా పిల్లలకు మధ్యాహ్న భోజనంలో కూడా అదే నీళ్ళని ఉపయోగిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యక్షుడు వెంకట్, నగర అధ్యక్షుడు కైలాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, విద్యార్థి నాయకులు ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలి..

విశాలాంధ్ర-రాప్తాడు : సమాజంలోని ప్రతి మహిళ తన ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ శివకృష్ణ సూచించారు. మండలంలోని ఎం.చెర్లోపల్లి గ్రామంలో సోమవారం ఆరోగ్యవంతమైన స్త్రీ - శక్తి వంతమయిన కుటుంబం కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ శివకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ సమాజంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు తీవ్రమైన జబ్బులపై స్క్రీనింగ్ కంచెల దృష్టి సారిస్తున్నాయన్నారు. రక్తపోటు, హీమోగ్లోబిన్, డయాబెటీస్ లాంటి వ్యాధులకు స్క్రీనింగ్ నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా కౌమార దశ నుండి గర్భిణీ స్త్రీ వరకు తీసుకోవాల్సిన ఆరోగ్య సూత్రాలు, పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించారు. ప్రతి మహిళా వైద్య సిబ్బంది ఇచ్చే సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు పసుపుల బాబయ్య, ఎంపీటీసీ భర్త రామచంద్రారెడ్డి, పంచాయతీ సిబ్బంది, సూపర్వైజర్లు నరసింహ, అరుణ, ఎంఎల్ హెచ్పి నూరీ, ఏఎన్ఎం మాబున్నీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధార్ నవీకరణకు మరో అవకాశం

విశాలాంధ్ర-రాయదుర్గం : రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలో తేది: 23.09.2025 నుండి 26.09.2025 వరకు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రత్యేక ఆధార్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలు, 15 సంవత్సరాలు పై బడిన వారికి కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్డేషన్, మొబైల్ నెంబర్ లింక్ మార్పులు, చేర్పులు, 60 ఏళ్లు వయస్సు పైబడిన వారికీ బయోమెట్రిక్ అప్డేషన్ చేయుటకు 2011 నుండి 2016 వరకు ఆధార్ ఎన్రోల్మెంట్ చేసుకొన్న వారు ఖచ్చితంగా ధ్రువపత్రాలు సమర్పించి అప్డేట్ చేసుకొనుటకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. కావున పట్టణ ప్రజలు 2వ 7వ సచివాలయం (పాత మీసేవా సెంటర్)లో నేటి నుండి వరుసగా నాలుగు రోజులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించండి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు

విశాలాంధ్ర, పుట్టపర్తి : – దశాబ్దాలుగా పనిచేస్తున్న వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. గత మూడు రోజులుగా ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దన్న, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రధాన సమస్యలైనా వీఆర్ఏలకు సంబంధించి అర్హత కలిగిన ప్రతి విద్యార్థి ప్రమోషన్ ఇవ్వాలని, పేస్కేల్ అమలు చేసి 21 వేల రూపాయలు జీతం ఇవ్వాలన్నారు. విధులు నిర్వహించలేని వీఆర్ఏల స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలన్నారు. అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగాద్రి, పెద్దన్న, నాగరాజు, వీఆర్ఏలు, సిపిఐ నాయకులు శిక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పట్టాలు వెంటనే మంజూరు చేయాలి

విశాలాంధ్ర, నంబులపూలకుంట : మండలంలోని 14 పంచాయతీలలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూములను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న వందలాది మంది రైతులు ఇప్పటికీ భూహక్కులకు నోచుకోవడం లేదని, వారికి పట్టాలు మంజూరు చేసి ఆదుకోవాలని సీపీఐ నాయకులు సోమవారం తహసీల్దార్ దేవేంద్ర నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ "రైతులు లేకపోతే అన్నం ఎక్కడి నుంచి వస్తుంది? కష్టాలు పడేది రైతే, కానీ హక్కులు మాత్రం ఎందుకు ఇవ్వడం లేదు.. ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న భూములపై హక్కు పట్టాలు ఇవ్వకపోవడం అంటే రైతును బానిసగా మార్చినట్లే" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం రైతు సంక్షేమం పేరుతో ఎన్నో ప్రకటనలు చేస్తూ హడావుడి చేస్తుందని, కానీ గ్రామాల్లో రైతు ఎదుర్కొంటున్న అసలు సమస్యల పరిష్కారానికి మాత్రం ముందుకు రాకపోవడం వింతగా ఉందని విమర్శించారు. రైతులకు భూమి పట్టాలు ఇవ్వకపోవడం వల్ల వారికి రుణ సౌకర్యాలు, పంట బీమా, ఇతర లబ్ధి అందడం లేదన్నారు. రైతు చెమట చిందించి పండించిన భూమిపైనే అతనికి హక్కు లేకపోతే, అది రైతుపై ద్రోహమే అవుతుందని, ప్రభుత్వం వెంటనే గమనించి రైతులకు హక్కు పట్టాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సూర్యనారాయణ రెడ్డి,ఆదిలక్ష్మమ్మ, మండల కార్యదర్శి రాజారెడ్డి, వ్య.కా.స మండల కార్యదర్శి జి.రమణ, సహాయ కార్యదర్శి లాలూ సాబ్, బీబీ పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు లోక్ కల్యాణ మేళా..

విశాలాంధ్ర – హిందూపురం : హిందూపురం పురపాలక సంఘం ప్రాంగణంలో సోమవారం మునిసిపల్ కమీషనర్ వి.మల్లికార్జున అధ్యక్షతన దాదాపు 520 మంది వీధి వ్యాపారులతో "లోక్ కల్యాణ్ మేళా" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఛైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి.యం.స్వానిధి 2.0 "లోక కల్యాణ్ మేళా" పథకం ద్వారా వీధి విక్రయదారులు, చిన్న వ్యాపారులు చేసుకునే వారికి పి యం స్వానిధి లబ్ధిదారులు తో పాటు వారి కుటుంబ సభ్యుల సామాజిక ఆర్థిక ప్రొఫైలింగ్‌ను నిర్వహించి, వారిని స్వానిధి సె సమృద్ధి కింద కేంద్ర సంక్షేమ పథకాలకు 10వేల రూపాయలు నుంచి, 50వేల రూపాయలు వరకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని, మొదటి విడత రూ.10వేలు నుండి రూ.15 వేలు, రెండవ విడత రూ.20వేలు నుండి రూ.25వేలు మరియు మూడవ విడత రూ.25వేలు నుండి 50 వేల వరకు పెంచినట్లు తెలిపారు. పట్టణంలో ప్రత్యేక వెండింగ్ జోన్లు ఏర్పాటు చేసి, అందులోనే వ్యాపారం చేయాలని సూచించారు. ఈ పథకాన్ని వీధి వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకొని బయట వడ్డీ వ్యాపారుల నుండి విముక్తి పొంది, బ్యాంకుల ద్వారా మాత్రమే ఈ పి.యం.స్వానిధి 2.0 ద్వారా రుణం పొంది సక్రమంగా వాయిదా పద్ధతిలో చెల్లించి, ప్రభుత్వం అందించే అన్ని రాయితీలను పొందగలరని తెలియజేశారు. కెనరా బ్యాంకు మేనేజర్, ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ పి.యం. స్వానిధి రుణాలు తీసుకొని, సక్రమమైన వాయిదాలలో చెల్లించిన వారికి తిరిగి రుణాలు పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు. అనంతరం వీధి వ్యాపారులకు ఇద్దరు డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది బి.పి, షుగర్ వైద్య పరిక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులు పంపిణీ చేశారు. అలాగే డిజిటల్ అగ్రిగేటర్‌లతో యూపీఐ లావాదేవిలపై అవగాహన కల్పించి క్యూఆర్ కోడ్‌లు ఉచితంగా వీధి విక్రయదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, కౌన్సిలర్లు అంజలి రమేష్ రెడ్డి, మల్లికార్జున గౌడ్, నాగేంద్రమ్మ, నాగమణి, అయూబ్, గిరీష్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు సమ్మెకు సిద్ధం

విశాలాంధ్ర బ్యూరో, శ్రీ సత్యసాయి .. ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులు గురువారం నుంచి సమ్మెకు దిగుతున్నామని సోమవారం కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులకు తమ డిమాండ్లపై వినతిపత్రం అందజేశారు. ఇన్-సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధరించడం, టైమ్-బౌండ్ ప్రమోషన్లు అమలు చేయడం, గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి బేసిక్ పే 50 శాతం ట్రైబల్ అలవెన్స్ మంజూరు, నోషనల్ ఇన్‌క్రిమెంట్స్, చంద్రన్న సంచార చికిత్స ప్రోగ్రాం కింద రూ.5 వేల అలవెన్స్, అలాగే నేటివిటీ అర్బన్ ఎలిజిబిలిటీ సమస్యల పరిష్కారం , వైద్యులకు ఖచ్చితమైన పని గంటలు, వారాంతపు సెలవు, స్పష్టమైన జాబ్ చార్ట్ ఇవ్వడం, విషపూరితమైన పని వాతావరణాలను తగ్గించే చర్యలు తీసుకోవాలన్నారు. తగినంత స్టాఫ్ నర్సులు లేకపోయినా వైద్యులు ఎదుర్కొంటున్న కఠిన పరిస్థితులను ప్రభుత్వం గమనించాలని కోరారు. కరోనా వంటి అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రజాసేవలో వెనుకడుగు వేయలేదన్నారు. అయినప్పటికీ, మా సమస్యలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె కారణంగా వైద్యసేవల్లో అంతరాయం కలిగితే దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అవుతుందని హెచ్చరించారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కొరకు సంసిద్ధత కావాలి

విశాలాంధ్ర బ్యూరో, శ్రీ సత్యసాయి : ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడంలో భాగంగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18-19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు, రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి వాటి జాబితాలను వెంటనే సంబంధిత నియోజకవర్గ ఎన్నికల అధికారికి అందించాలని కోరారు. సుమారు 23సంవత్సరముల తరువాత ఎన్నికల సంఘం వారు తిరిగి ఇప్పుడు నిర్వహించ తలపెట్టిన దానికి సంబంధించి ముందస్తు కార్యక్రమాలు పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి కొత్త ఓటర్ల జాబితాను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల సంఘం వారి ఆదేశాలు ఇచ్చిందన్నారు. సమావేశంలో ఇంచార్జీ డీఆర్వో సూర్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో జాకీర్ హుస్సేన్, టీడీపీ ప్రతినిధులు ఎస్.ఆదినారాయణ, బీజేపీ ఎన్.కళ్యాణ్‌కుమార్, కాంగ్రెస్ కె.లక్ష్మీ నారయణ, సీపీఐ (ఎం) గంగాద్రి, వైసీపీ రవి నాయక్, జనసేన అబ్దుల్లా మరియు జి.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ సతీష్ కుమార్..

విశాలాంధ్ర బ్యూరో, శ్రీ సత్యసాయి – కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్‌ని కలెక్టరేట్‌లో సోమవారం ఎస్పీ సతీష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ సతీష్ కుమార్ ఇటీవలే శ్రీ సత్యసాయి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఉపాధి హామీలో అవినీతిని ఆపండి..

:- వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

విశాలాంధ్ర పుట్టపర్తి: – ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కదిరప్ప, బాలా స్వాములు పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీలకు బిల్లులు తక్షణమే విడుదల చేయాలన్నారు .గ్రామీణ ఉపాధి కూలీలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లకుండా ఆపాలని, గ్రామీణ ఉపాధి పథకంలో పనులు కల్పించి తక్షణమే వలసలు అరికట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని సంవత్సరాలుగా సాగులో ఉన్న రైతులకు తక్షణమే సాగు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమస్యలపై కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యకాసం నాయకులు నాగభూషణ, రవి, పెద్దన్న, ఆదినారాయణ, రాముడు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని సెడ్స్ మాజీ ఉద్యోగుల వినతి

విశాలాంధ్ర, పెనుకొండ .. విజయవాడలోని తాడేపల్లిలో సోషియల్ ఎడ్యుకేషన్ అండ్ డెవలొప్మెంట్ సొసైటీ సెడ్స్ మాజీ ఉద్యోగులు పెనుకొండ ఎమ్మెల్యే, బిసి సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మని కలసి వినతిపత్రం అందజేశారు. అనంతపురం, సోమందే పల్లి మండలంలో 20 నుండి 30 సంవత్సరాలుగా సెడ్స్‌లో పనిచేయడం జరిగిందని, ఆ సంస్థలో పనిచేస్తున్నప్పుడు ఉద్యోగుల అభివృద్ధి కొరకు "స్టాఫ్ వెల్ఫేర్ ఫండ్" బ్యాంక్ ఖాతా ఎస్బిఎసి, 11139087990, ప్రతి నెలా స్టాఫ్ కాంట్రిబ్యూషన్ మొదలైన ఆదాయ వనరులను ఆ బ్యాంకు ఖాతాలో సంస్థ అధ్యకులు రాజెన్ జాషువా 'స్టాఫ్ వెల్ఫేర్ ఫండ్" విత్ డ్రా చేసుకొని తన పేరుమీద తొమ్మిది ఇంటి స్థలాలు రిజిస్టర్ చేసుకొన్నారని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ఒరిజినల్ పత్రాలు మాకు ఇచ్చి, 20 సంవత్సరాల పైబడిన ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇస్తామని హామీగా మాకు ఆ లెటర్ నకలు కాపీ ఇచ్చారన్నారు. ఇప్పుడు మోసం చేసి సంస్థ సీఈఓ మానిల్ జాషువ ఆ ఇంటి స్థలాలు అమ్మకానికి పెట్టారని తెలిసి లాయర్ నోటీసులు పంపినా బదులివ్వలేదన్నారు. సెడ్స్ సంస్థ అధ్యక్షులు రాజెన్ జాషువకు రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం అయి, ఎవరిని గుర్తు పట్టే లేనిపరిస్థితికి వచ్చారు. ఆ సమయంలో సీఈఓ మానిల్ జాషువ తన కుమారుడు రోహిత్ జాషువ, కుమార్తె రాష్నా లీలాని జాషువ పేరు మీద ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో 25-01-2018 వ తేదీన దాన విక్రయం చేశారు. మాకు మోసం చేసిన సంస్థ నుండి మాకు తగిన న్యాయము చేసి మా ఇంటి స్థలాలు మాకు ఇప్పించాలని కోరారు.

గ్రామ పంచాయతీలకు విడుదలైన నిధులు ఇవ్వాలి

విశాలాంధ్ర, గుడిబండ : గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను ఆయా గ్రామ పంచాయతీలకు వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని మండలంలోని సర్పంచులు సోమవారం ఎంపీడీవో కేశవరెడ్డికి ఒక వినతిపత్రాన్ని అందించారు.. గుడిబండలో సోమవారం గుడిబండ, తాళ్లకెర ముత్తుకూరు కరికెర రాళ్లపల్లి సీసీగిరి కొంకల్లు ఎన్ రాయపురం దేవరహట్టి తదితర గ్రామపంచాయతీల సర్పంచ్ లు సమావేశమై ఆయా గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులపై చర్చించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం తాగునీరు వీధిదీపాల నిర్వహణ. మొదలైన కార్యక్రమాలు చేపట్టామని దీనికి అప్పులు చేసి ఖర్చు చేశారని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల సర్వతోముఖాభివృద్ధి కోసం15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయడం జరిగిం దని దీంతో పాటు పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లించవలసిన అవసరం ఉందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఎంపీడీవో వెంటనే స్పందించి 15వ ఆర్థిక సంఘం నిధులు వెంటనే చెల్లించేందుకు గ్రామపంచాయతీ గ్రామ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సమావేశంలో సర్పంచులు జి.బి.కరుణాకర్‌గౌడ్. లక్ష్మీనారాయణ. నరసమ్మ, తిప్పేస్వామి జగదాంబ క్రిష్టప్ప, డి.యల్ యంజార్ గౌడ్. కవిత ఓబన్న, తిప్పేస్వామి, హులిరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర ధర్మవరం .. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలలో అమ్మవారు భక్తాదులకు విశేషాలంకరణలో దర్శనమిచ్చారు. శ్రీనివాస నగర్ లోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారు మత్స్య అవతార అలంకారంలో తొగట వీధిలోని శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో మొదటి రోజు శాంత కళా చౌడేశ్వరి దేవిఅలంకరణలో.. గాంధీనగర్ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఆలయంలో అమ్మవారు గౌరీదేవిగా కెపిటి వీధిలో గల వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.



చెన్నకేశవ స్వామి ఆలయంలో అమ్మవారు ఒకటవ రోజు రాజ రాజేశ్వరి దేవిగా దర్శనమిచ్చారు. దాతలుగా జగ్గా చిన్న లక్ష్మన్న, వెంకటేష్ బాబు, కేశవ, తేజదీపక్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అడహాక్ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలే ఈవో వెంకటేశులు పాల్గొన్నారు. దుర్గమ్మ తల్లి ఆలయంలో మొదటి రోజు అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ ఈవో వెంకటేశులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకులు సుదర్శనాచార్యులు విశేష పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో గణపతి సచ్చిదానంద దత్త జాన బోధ సభా ట్రస్ట్ సభ్యులు, వాలంటీర్లు మహిళా మండలి పాల్గొన్నారు. పుట్టపర్తి రోడ్డులో గల త్రిపుర సుందరీదేవి సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు.

ఘనంగా పరిటాల శ్రీరామ్ పుట్టినరోజు

విశాలాంధ్ర, ధర్మవరం .. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ, వార్డులలో తెదేపాశ్రేణులు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. గాంధీనగర్ లోగల శివాలయంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పరిటాల శ్రీరామ్ పేరిటప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకం అర్చన చేయించారు అనంతరం గాంధీ నగర్ తెదేపా కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి పార్టీ శ్రేణుల మధ్య కేక్ కటింగ్ చేశారు అనంతరం పేద ప్రజలకు అల్పాహార విందు అందజేశారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో గల ఎన్టీఆర్ విగ్రహానికి తెదేపా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో గల పేషంట్లకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు.మధ్యాహ్నం పట్టణంలో గల రెండు అన్నాక్యాంటీన్ లలో పేద ప్రజలకు అన్న ప్రసాదం అందజేశారు. అంతరం ఎర్రగుంట పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలుగు మహిళలకు విందు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో గల పలు గ్రామ,వార్డులలో పేద ప్రజలకు చీరలు, దుప్పట్లు తెదేపా నాయకులు,కార్యకర్తలు పంపిణీ చేశారు.26 వ వార్డ్ ఎల్ సి కె పురంలో తెదేపా శ్రేణులు పేద ప్రజలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. 25వ వార్డ్ లో గల తెదేపా నాయకులు స్థానిక మున్సిపల్ హైస్కూల్లో పిచ్చి మొక్కలను శుభ్రం చేశారు.22వవార్డ్ సాయి నగర్ లోగల షిరిడి సాయిబాబా దేవాలయంలో స్థానిక తెదేపా నాయకులు పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.23వ వార్డ్ యాదవ వీధిలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య మహేష్ చౌదరి, పని కుమార్, సందా రాఘవ, భీమనేని ప్రసాద్ నాయుడు రాళ్లపల్లి షరీఫ్, అంబటి సన్నత్, చట్టా లక్ష్మీనారాయణ, బొట్టు కృష్ణ, కేశగాల శ్రీనివాసులు, అద్ర మహేష్, పూజా మొబైల్ సాయి, రాంపురం శీన, టైలర్ గోపాల్, రావులచెరువు కుల్లాయప్ప, మార్కెట్ రహీం, జిలకరసీన, తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర, ధర్మవరం : మండల పరిధిలోని రావులచెరువు గ్రామానికి వెళ్లే దారిలో దేవరకొండ రాజు (31 సంవత్సరాలు) అనుమానస్పద స్థితిలో మృతి చెందాడని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. కుటుంబ సభ్యులు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు.. దేవరకొండ రాజు కియా కంపెనీలో ఉద్యోగం చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకునేవాడు. మృతునికి బంధువులు కేతిరెడ్డి కాలనీలో ఉన్నారని, ఆ కాలనీకి చెందిన చరణ్ కుమార్ అనే అతను ఆదివారం బైకులో కాలనీకి తీసుకువెళ్లాడు. అనంతరం గ్రామ సమీపానగల రోడ్డు భాగాన చనిపోయి ఉన్నాడని తెలిపారు. అసలు ఇది ఎలా జరిగింది అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య మన్వితతో పాటు ఒక సంవత్సరం వయసు గల కూతురు ఉంది. భార్య గర్భిణీ. తరచూ కేతిరెడ్డి కాలనీకి చెందిన చరణ్ కుమార్ కేతిరెడ్డి కాలనీకి తీసుకొని వెళ్లే వాడని తెలిపారు. తండ్రి రత్నమయ్య తన కుమారుడు మృతికి చరణ్ కుమార్ ఏ కారణం అని తెలుపుతూ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇది హత్యనా..? లేదా ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ధర్మవరం బస్ స్టాండ్‌లో స్వచ్ఛత

విశాలాంధ్ర, ధర్మవరం: ధర్మవరం ఆర్టీసీ డిపో పరిధిలో బస్టాండ్ పరిశుభ్రత ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఆర్టీసీ అటు అభివృద్ధిలో కాకుండా ఇటు స్వచ్ఛత లోను పరుగులు తీస్తోందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు పై చేయిగా ఉండడం జరిగిందన్నారు.సత్యసాయి రీజన్ డిపిటిఓ మధుసూదన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ రూపురేఖలనే మారడం జరిగిందన్నారు. బస్టాండ్ ప్రారంభం నుంచి చివరి వరకు పచ్చదనం ఉండేలా మొక్కలను నాటి మొక్కల భద్రత కోసం చుట్టూ కంచెను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. కార్యాలయం ఆవరణ వరండాలలో మొక్కలు కుండీలు పెట్టి సుందరంగా అలంకరించడం జరిగిందన్నారు. మైకు ద్వారా బస్సుల వివరాలు సూచనలు ప్రయాణికులకు తెలుపుతున్నామని తెలిపారు. స్వచ్ఛతకే కాకుండా ప్రయాణికుల సౌకర్యార్థం మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, సమాచార కేంద్రం,వేచి ఉండుటకు కుర్చీలు, ఫ్యాన్ సౌకర్యం, మొబైల్ రీఛార్జ్, వినోద కొరకు టీవీలు,తల్లి చిన్నపిల్లలకు పాలు ఇచ్చు గది, టూ వీలర్ పార్కింగ్ సదుపాయం, టికెట్ రిజర్వేషన్ కౌంటర్ సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు.

వివేకానంద విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర, ధర్మవరం : శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రకటించిన 2వ, 4వ సెమిస్టర్ ఫలితాల్లో వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు మరొక్కసారి తమ విజయపతకాన్ని పట్టణంలో రెపరెపలాడించారని కళాశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ తెలిపారు. విద్యార్థులకు స్వీట్లు పంచి అభినందన శుభాకాంక్షలను తెలియజేశారు. కళాశాల విద్యార్థిని ఎస్. మౌనిక 96 శాతంతో బీఎస్సీ కంప్యూటర్‌లో పి.మధుశాలిని 92 శాతంతో బీఎస్సీ బోటనీలో యూనివర్సిటీ ప్రథమ స్థానం, పట్టణ ప్రథమ స్థానాన్ని సాధించారని తెలిపారు. మేఘన 92 శాతం, శ్రీజ శాతము,కౌసల్య 90 శాతం, శ్రీలత 90 శాతం, మాబున్ని 87 శాతము, అమృత సాయి 86 శాతం,సౌమ్య 86 శాతం, తనూజ 85 శాతము, జ్యోతిక 84 శాతం, భావన 84 శాతం, పావని 83 శాతం, లక్ష్మీ ప్రశాంత్ 83 శాతం, బుషార 83 శాతం, అనీషా 81 శాతం మార్కులు సాధించారని, కళాశాల ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 89 శాతంగా ఉందని విద్యార్థులకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ ఆవిష్కరణకు పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర,కదిరి : కదిరి పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ ఆవిష్కరణకు రావాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆహ్వానిచ్చారు.సోమవారం అమరావతి అసెంబ్లీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేషీలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహ ఆవిష్కరానికి ముఖ్యఅతిథిగా రావాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బలిజ సంఘం కాపు నాయకులు పాల్గొన్నారు.

కృష్ణదేవరాయల కాలంనాటి శాసనం గుర్తింపు

విశాలాంధ్ర, బుక్కపట్నం.. : జిల్లాలోని అతిపెద్దదైన బుక్కపట్నం చెరువు సమీపంలోని ఏనుగుతూము వద్ద శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి శాసనాన్ని విశ్రాంత ఉపాధ్యాయుడు వెంగన్న ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గుర్తించారు. శ్రీకృష్ణదేవరాయల పరిపాలన వైభవాన్ని గుర్తు చేస్తూ బుక్కపట్నం చారిత్రాత్మకతను తెలియజేస్తూ, 500 సంవత్సరాల క్రితం క్రీస్తు శకం 15వ సంవత్సరం ఈ శాసనాన్ని రచించినట్లు ఉపాధ్యాయుల బృందం తెలిపారు. దాసరి శ్రీనివాసులు, తోట అనిల్ కుమార్, టైలర్ శివ, పురుషోత్తం, వెంకటరాముడు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర, గుడిబండ/కొత్తచెరువు : కొత్త చెరువు కమ్మ పాలెంనికి చెందిన అప్ప కొండప్ప గారి నాగేంద్ర (57) గుండెపోటుతో సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. 1998 క్వాలిఫైడ్ టీచరుగా ఉద్యోగం రావడంతో గుడిబండ మండలం ముద్దనకుంట గ్రామంలో పనిచేస్తున్నారు. దసరా సెలవు ల్లో ఇంటివద్ద ఉండగా గుండెపోటు వచ్చింది. భార్య శాంతి, కుమారుడు, కుమార్తె, ఉన్నారు.

లేపాక్షిలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర, లేపాక్షి : లేపాక్షిలోని వీరభద్రస్వామి దేవాలయం నందు సోమవారం ఉదయం శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆలయ కమిటి చైర్మన్ కరణం రమానందన్. ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయంను విద్యుద్దీకరణతో అలంకరించి తాగునీటి సౌకర్యం, పరిసరాలు పరిశుభ్రత తదితర సౌకర్యాలను కల్పించారు. ఉదయం అభిషేకార్చనలు, తీర్థప్రసాద వినియోగాలు, మహామంగళారతి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంకు వచ్చిన దక్తులకు అన్నప్రసాదములు పంపిణి చేసారు. వీరభద్రస్వామిని ప్రత్యేకంగా అలంకరించి విశేషంగా పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో టూరిజం డైరెక్టర్ జయప్ప హిందూపురం మున్సిపల్ చైర్మన్ టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ బిజెపి మండల అధ్యక్షుడు నరసింహ మూర్తి జనసేన మండల అధ్యక్షుడు బాలాజీ మాజీ ఎంపీపీ ఆనంద్‌కుమార్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

కారు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామానికి సమీపంలో జాతీయ రహదారిపై కారు రోడ్డు ప్రమాదంలో గుడిబండ మండలం ఎస్ రాయపురం గ్రామానికి చెందిన సద్దాంకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుడిబండ మండలం ఎస్.రాయపురం గ్రామానికి చెందిన సద్దాం (35) కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటి నుంచి తన స్వగ్రామమైన ఎస్. రాయపురంకు వెళ్లుతున్న సందర్భంలో ఇరిగేపల్లి గ్రామ సమీపాన జాతీయ రహదారి పక్కన ద్విచక్ర వాహనాన్ని ఆపి పంట పొలంలో మూత్ర విసర్జన చేస్తున్న సద్దాంపై పావుగడ వైపు నుంచి శిరవైపు వెళుతున్న మంజునాథ్ నాయక్‌కు చెందిన కారు అతనిపై దూసుకు వెళ్లడంతో తలకు చాతి పైన బలమైన గాయలైనాయి. దీంతో వెంటనే స్థానికులు సద్దాంపై దూసుకెళ్లిన కారులోనే శిరా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్సల కోసం తుమకూరుకు తరలించినట్లు బంధువులు తెలిపారు. మంజునాథ్ నాయక్ కర్ణాటక ప్రాంతం చిత్రదుర్గ జిల్లా ఆలుగట్ట లంబాడి తాండ గ్రామం కాగా పని నియమిత్తం పావగడకు వచ్చి తిరుగు ప్రయాణంలో ఇరిగేపల్లి గ్రామ సమీపానికి రాగానే కారు జాతీయ రహదారిపై కుడి వైపు పంట పొలాలకు వెళ్లి 40 మీటర్ల దూరం వరకు దూసుకెళ్లడం విస్మయానికి గురిచేస్తుంది. తీవ్రంగా గాయపడిన సద్దాంకు భార్యతోపాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారు.

ఆధార్ నమోదుకు అవకాశం

విశాలాంధ్ర ధర్మవరం : ఈనెల 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు సచివాలయాలలో ఆధార్ నమోదుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. నాలుగు రోజుల పాటు ఎంపిక చేసిన గ్రామ, వార్డు సచివాల యాల్లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని.. ఎంపిక చేసిన సచివాలయాల సిబ్బందికి ఇప్పటికే సాఫ్ట్వేర్ వినియోగం, బయో మెట్రిక్ విధానంల్లో శిక్షణ ఇచ్చామన్నారు.

యశోద స్కూల్లో వార్షిక క్రీడా సమావేశం

విశాలాంధ్ర ధర్మవరం : పట్టణంలోని యశోద స్కూల్లో వార్షిక క్రీడా సమావేశాలు ఘనంగా నిర్వహించుకున్నట్లు పాఠశాల కరెస్పాండెంట్ మల్లికార్జున డైరెక్టర్ రవీంద్ర, పృథ్వీరాజ్ తెలిపారు. విజేతలకు బహుమతులు ఇచ్చారు. విద్యార్థుల పిరమిడ్స్, డ్రిల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనూప్ కుమార్, ఉపాధ్యాయులు జయప్రదం చేశారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర, తాడిమర్రి : కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రావడంతో సామాన్య ప్రజలకు లభించిన ఊరట పట్ల కృతజ్ఞతగా తాడిమర్రి మండలంలోని బీజేపీ శ్రేణులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాల అభిషేకం చేసి, సేవలు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయంతో, 400లకు పైగా వస్తువులపై పన్ను రేట్లు తగ్గాయి. టూత్ పేస్ట్, సబ్బులు, షాంపూ ఏసీలు, టీవీలు, చిన్న కార్లు వంటి వాటిపై పన్నులు తగ్గాయి. దీనితో సామాన్య ప్రజలకు రూ. 2.5 లక్షల కోట్ల మేర ఆదా అవుతుందని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 23, సెప్టెంబర్ 2025

రహదారులపై గుంతలను పూర్చండి

విశాలాంధ్ర - కొత్తచెరువు : నాలుగు రోడ్ల కూడలి లోనే నెహ్రూ విగ్రహం వద్ద నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో గత మూడు సంవత్సరాలుగా గుంతలు పడి వర్షపు నీరు అందులో చేరుకోవడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని. సిపిఎం మండల కార్యదర్శి ముత్యాలు, తెలిపారు. ఈ రహదారి గుండా జిల్లా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు నిత్యము వెళ్తున్నా కూడా దీని గురించి పట్టించుకున్న వారు కరువయ్యారన్నారు.అలాగే గత రెండు నెలల కిందట ప్రధాన రహదారులకు ఇరువైపులా ఆర్ అండ్ బి స్థలంలో అక్రమంగా భవనాలను నిర్మించుకున్న కొన్నిటిని మాత్రమే తొలగించారని మిగిలిన వాటిని తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ప్రధాన రహదారుల్లో అక్రమ భవనాలను తొలగించి సత్యసాయి బాబా జన్మదినోత్సవం లోపల ఈ పనులన్నీ పూర్తిచేసి నూతన రోడ్డు వేసే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు శంకర్ రెడ్డి, నాగభూషణ్, భాష, నాగరాజు, శ్రావణి, లక్ష్మమ్మ, పెద్దన్న, షబానా, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత మరిచారా..!

విశాలాంధ్ర-విడపనకల్లు: విడపనకల్లు మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. వివరాల్లోకి వెళితే ప్రతిరోజు వందలాది మంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం, వివిధ పనుల నిమిత్తం ఎంపీడీవో కార్యాలయానికి వస్తూ ఉంటారు. కానీ కార్యాలయం ఎదుట, లోపల పిచ్చి మొక్కలతో అపరిశుభ్ర వాతావరణం స్వాగతం పలు కుతుంది. ఓఅయినా అధికారులు ఎవరికీ పట్టడం లేదు. ఆఫీసు ముందు ఎలా ఉన్నా తాము కూర్చునే కుర్చీ బాగుంటే సరిపోతు ంది అనే భావనలో ఉన్నారా అని వచ్చిన ప్రజలు గుసగుసలా డుకుంటున్నారు. గ్రామాల పరిశుభ్రత విషయంలో ఒంటి కాలి పై లేచే అధికారులు తమ కార్యాలయంలోని పరిశుభ్రతను మరిచా రా..? ఇప్పటికైనా అధికారులు తక్షణమే మండల పరిషత్ కార్యాల యాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చినుకు రాలితే.. వీధులు కుంటలే

విశాలాంధ్ర - బొమ్మనహాల్ : ఇటీవల కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో వీధులు, ఖాళీ స్థలాలు చిత్తడిగా మారాయి. కొన్నిచోట్ల నీరు నిలబడి దారులు అధ్వానంగా మారాయి. ఈగలు దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు వ్యాపిస్తున్నాయి.. మండలంలోని నేమకల్లు గ్రామంలో ప్రధాన రహదారీ సిమెంటు రోడ్డుపై వర్షపునీరు నిలిచికుంటలను తలపిస్తున్నాయి సిమెంటు రోడ్డు కన్నా డ్రైనేజీ ఎత్తు ఉండడంతో వర్షపునీరు వెళ్లేందుకు వీలు లేకుండా సిమెంట్ రోడ్డుపై నిలుస్తున్నాయని కాలినీవాసులు వాపోతున్నారు. అధికా రులు కాంట్రాక్టర్లు అనాలోచిత నిర్ణయంతో ఈ దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు అన్నారు. సిమెంటు రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని మళ్లించాలని కాలినివాసులు కోరారు.

మొక్కలను విరివిగా నాటండి

విశాలాంధ్ర బ్యూరో - శ్రీ సత్యసాయి : జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలను నాటి వాటిని చెట్లుగా ఎదిగేంత వరకు దత్తత తీసు కోవాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నందు అటవీశాఖ వన విభాగం అధికారులు కలెక్టర్, జేసీలకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టినందుకు మొక్కల పెంపకంపై కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్లాంటింగ్ సీజన్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, అనధికా రులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, పౌరులు ఒక కోటి మొక్కలను విరివిగా నాటి వాటిని చెట్లుగా ఎదిగేంత వరకు దత్తత తీసు కోవాలని పిలుపునిచ్చారు. దీని కొరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సామాజిక వన విభాగం ఆధ్వర్యంలోని 15 లక్షల మొక్కలను సిద్ధంగా ఉంచడమైనదన్నారు. జిల్లాలోని రైతులు, ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వ శాఖల అధికారులు, అనధికారులు, ఎన్జీవోలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు వారి వారి వ్యక్తిగత,సామాజిక ప్రదేశాలలో నాటడానికి కావల సిన మొక్కల వివరాలను జిల్లా సామాజిక వనవిభాగం డివిజనల్ అటవీ శాఖ అధికారి వారికి వెంటనే తెలపాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ఇప్పుడు అందుబాటులో ఉన్న 15 లక్షల మొక్కలను అక్టోబర్ 2 నాటికి నాటాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి చక్రపాణి, సోషల్ ఫారెస్ట్ అధికారి శ్రీనివాసులు, అధికారులు ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సిఆర్ఏను వెంటనే రెన్యువల్ చేయాలి

విశాలాంధ్ర - శింగనమల : ఆర్‌డిటి సంస్థ ఎఫ్‌సిఆర్‌ఏను తక్షణమే కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం శింగనమల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అనుబంధ సంఘం అయిన రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు తరిమెల రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతపురం జిల్లా కరువు జిల్లా ఈ జిల్లాకు ఆర్డిటి సంస్థ పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడుతూ మహిళా సంఘాల ద్వారా మహిళలకు చేయూతనిచ్చి ందన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసిందని, రైతుకు డ్రిప్పులు ఫారంఫండ్, చెక్ డ్యాములు, డ్రిప్పులు, పేద ప్రజలకు గృహాలు, వికలాంగులకు చదువు చెప్పించి పేదల ను చేరదీసి వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తుందన్నారు. పేదల పాలిట పెన్నిధి అయిన విన్సెంట్ ఫెర్రర్ ఆర్డిటి సంస్థను స్థాపించి, నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతూ, ప్రజలకు ఫాదర్గా గుండెల్లో నిలిచిపోయాడన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించి పేదలను అభివృద్ధి చేసే దిశగా పాటుపడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి శర్మాస్ వలి, సూరి, రవి,శ్రీరాములు, లక్ష్మి రంగయ్య దుబ్బన్న,స్వరనాగప్ప,రాజశేఖర్,మబ్బు శ్రీనివాసులు,నాగముని,తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - యాడికి : స్వస్థనారి స శక్తి పరివార్ అభయ కార్యక్రమంలో భాగంగా యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు రాయలచెరువు వేములపాడు గ్రామాల లోని సచివాలయల్లో సోమవారం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ డాక్టర్ పరమేశ్వర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి డాక్టర్ దేవరాజన్ ఆధ్వర్యంలో సోమవారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు కార్యక్రమానికి జిజిహెచ్ నుండి వచ్చిన డాక్టర్ రామి రెడ్డి ఆధ్వర్యంలో ఫైలేరియా పేషంట్ పేరం లక్ష్మీదేవి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమెకు ప్రతి దినం కాళ్లను శుభ్రంగా ఉంచుకొనవలెనని తెలిపారు వైద్య శిబిరంలోని గర్భవతులను బాలింతలను గ్రామ ప్రజలకు ఎన్‌సిడి ఫోర్ బీపీ షుగరు హెచ్‌బిక్యాన్సరు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. సిహెచ్ఓ జుబేదా సూపర్వైజర్లు షబ్బీర్ అహ్మద్ రాంప్రసాద్ గౌడ్ ఫిమేల్ సూపర్వైజర్ శోభా కుమారి సైదా బేగం మెయిల్ హెల్త్‌అసిస్టెంట్ మొయినుద్దీన్ ఏఎన్ఎంలు ఎంఎల్‌ఎచ్‌పిలు పాల్గొన్నారు.

విధుల్లో బదిలీలు సాధారణం

విశాలాంధ్ర-రాప్తాడు : ఎక్కడైనా ప్రభుత్వ విధుల్లో బదిలీలు సాధారణమని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. రాప్తాడు ఎంపీడీవో కార్యాలయ పరిధిలో పనిచేసి బదిలీలపై వెళ్లిన ఉద్యోగులను సోమవారం సన్మానించారు. రాప్తాడు మండలం డిప్యూటీ ఎంపీడీఓ గా పనిచేసిన జి.ఆనంద్ ప్రసాద్ ఎంపీడీవో గా ప్రమోషన్ పై రొద్దం మండలానికి, లీపంచాయతీ కార్యదర్శి అరుణ గాండ్లపర్తి నుంచి సోమందేపల్లి మండలం బ్రాహ్మణపల్లికి, గతంలో బదిలీపై ఇతర మండలాలకు వెళ్లిన పంచాయతీ కార్యదర్శులను, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందిని సర్పంచులు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రజల కోసంమే ప్రతి అడుగు

విశాలాంధ్ర - హిందూపురం : ప్రజల శ్రేయస్సు కోసం, దేశ ఆర్థికాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మరో చారిత్రాత్మక నిర్ణయం జీఎస్టీ 2.0. దీని ద్వారా ప్రజలకు నేరుగా లాభం కలిగే విధంగా పన్నులు తగ్గించడం హర్షించదగ్గ విషయని భారతీయ జనతా పార్టీ హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్ నల్లపేట భారత దేశ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ జీఎస్టీ 2.0లో పన్నుల తగ్గింపు ద్వారా ప్రజలకు అవసరమైన రోజువారీ సరుకులైన ఆహార పదార్థాలు, పాలు, పప్పులు, గోధుమ, బియ్యం మొదలగు సరుకుల పై పన్ను పూర్తిగా తొలగించి, పన్ను లేకుండా చేయడం ద్వారా ప్రజల కోసం, ప్రజలతో, ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వమన్నారు.

పారిశుద్ధ్య పనులపై అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర- కొత్తచెరువు : మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించకపోవడంతో ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరకపోవడంతో ప్రజలకు సీజనల్ వ్యాధులు అధికమవుతున్నాయి. ప్రభుత్వమేమో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పారిశుధ్యం పనులు ఎప్పటికప్పుడు నిర్వహించి వాటిని తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అయితే ఈ మేజర్ పంచాయతీలు వీధులలో సచివాలయాల వద్ద అంగనవాడి కేంద్రాల వద్ద గ్రంథాలయం వద్ద, గ్రామంలో ఏ వీధిలో చూసిన అధిక సంఖ్యలో చెత్త పేరుకుపోయింది. ఈ పనులను కార్యదర్శి పర్యవేక్షించాల్సి ఉండగా ఆయన సెలవు పైన వెళ్లారు. అలాగే రోడ్ల పైన మురుగునీరు ఎస్సీ కాలనీ బీసీ కాలనీ వీధులలో శుభ్రం చేయకపోవడంతో అపరిశుద్ధ నెలకొంది. ఈ పంచాయతీకి సంవత్సరానికి కోట్ల రూపాయల ఆదాయం ఉన్నా కూడా అభివృద్ధి పనులు చేయడంలో పూర్తిగా విఫలమైతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ పారిశుద్ధ్యం పనులను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్రారంభమైన దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర - పామిడి : పామిడి పట్టణంలో దసరా ఉత్సవాలు ఘనంగా సోమవారం ప్రారంభమయ్యాయి. స్థానిక దేవాలయాలైన పామిడి వాసవి కన్యాకాపర మేశ్వరి దేవాలయం, అనుంపల్లి ఒడ్డుగట్టి సుంకులమ్మ దేవాలయం, చిన్న విఠోభా ఆలయం, అంభ భవాని ఆలయం, అంకాలమ్మ కుంటేమ్మ ఆలయాల్లో తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలు జరగనున్నాయి. దసరా ఉత్సవాల తొలిరోజు సందర్భంగా వాసవి కన్యాకాపర మేశ్వరి అమ్మవారు బాల త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులకు అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించి వినిపించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు అల్పాహారం అందించారు.

వృద్ధులకు రేషన్ బియ్యం ఇంటి వద్దకే ..

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి సి ఎస్ డి టి మల్లేష్ రేషన్ డీలర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26 నుంచి మండలంలోని 36 గ్రామాలలో వృద్ధులకు ఇంటి వద్దకు వెళ్లి రేషన్ బియ్యం అందించాలని స్మార్ట్ రేషన్ కార్డులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అందించాలన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు బొట్టు శేఖర్ ,ఆదినారాయణ యాదవ్, మధు రాజు పాల్గొన్నారు.

చెయ్యి తడపందే తహసీల్దార్ పనిచేయడు

ఏళ్ల తరబడిగా సాగులో ఉంటున్న భూములకు నకిలీ పట్టాలు సృష్టించి వన్బి అడంగల్ చేయిస్తు

విశాలాంధ్ర పుట్టపర్తి: గోరంట్ల తహసిల్దార్ చేయి తడపందే పనులు చేయడం లేదని రైతులు వాపోతున్నారు. సోమవారం కలెక్టర్ కార్యాల యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ మేరకు రైతులు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. సందర్భంగా రైతులు మాట్లాడుతూ గోరంట్ల తహసిల్దార్ మారుతి డబ్బులు ఇవ్వందే పనులు చేయడం లేదని ఏళ్ల తరబడిగా సాగులో ఉంటున్న భూములకు 1బి అడంగల్ నమోదు చేసేందుకు నిత్యం కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ ఇబ్బం దులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టగుండ్ల పల్లి, గుమ్మయగారిపల్లి గ్రామస్తులు న్నారని వాపోయారు. పదేపదే కార్యాలయానికి వస్తున్నారని మాపైన కేసులు నమోదు చేయిస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు రైతులు వాపోయారు. గతంలో ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తే నకిలీ పట్టాలు రద్దు చేయాలని ఆదేశించినప్పటికీ తహసిల్దారు పట్టించుకోవడం లేదన్నారు. కూలి నాలి చేసుకొని జీవనం సాగించే మేము ఏళ్ల తరబడి సాగులో ఉన్న మా భూములకు వన్ బి అడంగల్ చేయించేందుకు డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. కలెక్టర్ స్పందించి విచారణ జరిపించి తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలని రైతుల కోరారు.

పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - గుంతకల్లు: పట్టణంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో పారిశుధ్య లోపం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారునీ అన్నారు. అనారోగ్యాలకు గురిఅవుతున్నారు. పట్టణంలో ఏరొడ్డు చుసిన చెత్త, చెదరంతో ఉంటుంది. దీనివలన దోమల బెడద ఎక్కువ అయ్యి ప్రజలు అసుపత్రుల చుట్టు తిరుగుతున్నారునీ మండిపడ్డారు. అలాగే వీది కుక్కలు, పందులు, అవులు నిరంతరం రోడ్లపైన సంచరిస్తు ప్రజలను, చిన్నపిల్లలను, కరవడం ఈ మూగజీవాలు రోడ్లపైన సంచరిస్తూ ఉండడం వలన ప్రమాదాలు జరుగుతు న్నాయినీఅన్నారు. లేని పక్షంలో పట్టణ ప్రజలందరిని కలుపుకొని మున్సిపల్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కసాపురం రమేష్, సురేంద్ర, రంగమ్మ పట్టణ కమిటీ సభ్యులు షాష, తిమ్మప్ప,శివమ్మ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో మహేశ్వరి దేవి

విశాలాంధ్ర - పెనుకొండ : మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో వెలసిన శ్రీగిరి మహేశ్వరి శక్తిపీఠంలో దేవి శరవన్ రాత్రులు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి, మహేశ్వరి అమ్మవారిని వివిధ అలంకరణలో తొమ్మిది రోజులపాటు అలంకరించి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహి స్తామని ప్రతిరోజు ఒక్కొక్క రూపంలో అమ్మవారిని అలంకరణ చేసి భక్తులకు దర్శనం ఇస్తారని అనేక పూజా కార్యక్రమాలు శక్తిపీఠం నందు నిర్వహిస్తామని శ్రీగిరి శక్తిపీఠం అధిపతి దేవేంద్ర స్వామి తెలిపారు.

ఆదిలక్ష్మిగా దర్శనమిచ్చిన ఉద్భవ మహా లక్ష్మ అమ్మవారు

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ మండలం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కొలువైన శ్రీ ఉద్భవ మహాలక్ష్మి అమ్మవారి దసరా శరన్నవరాత్రులలో భాగంగా తొలిరోజు సోమవారం ఆదిలక్ష్మీ గా భక్తులు కు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మ వారికి కుంకుమ అర్చనలు, అభిషేక పూజలు చేశారు. అమ్మ వారిని పట్టు వస్త్రాల తో విశేష పుష్పాలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మయూరం బాలాజీ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నేడు మంగళవారం గజలక్ష్మీగా ఉద్భవలక్ష్మీ అమ్మవారు. భక్తులకు దర్శన మిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు.

శ్రమదానం చేసిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర - బుక్కపట్నం : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి సేవ పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భం గా స్థానిక బస్టాండ్ నందు సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ నినాదంతో చీపురు పట్టి, పిచ్చి మొక్కలను, ముళ్ళ కంపలను తొలగించి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి పయనంలో నడుస్తుందని, జీఎస్టీ రేట్లను తగ్గించడంతో దేశవ్యాప్తంగా ఉన్న మద్దతు కుటుంబాలకు లబ్ధి అనితెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ రమేష్ బాబు, నాయకులు హరికృష్ణ గౌడ్, కొండమ రాజు, విష్ణు, నాయుడు, సురేంద్ర రాజేష్, బాలగంగాధర్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పల్లె పరిశుభ్రత.. మహిళలకు బాధ్యత

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటాచెత్తా సేకరణ చేసి సంపద సృష్టి కేంద్రాలకు తరలిస్తున్నారు. తడి పొడి చెత్తను ఏ విధంగా వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలి అని గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల నుంచి ఎంపికైన మహిళలు ప్రజలకు అవగాహన కల్పించాలని డిప్యూటీ ఎంపీడీవో దేవదాస్ సూచించారు. సోమవారం నే మకల్లు గ్రామంలో స్వయం సహాయక సంఘాల నుంచి ఆరు మండలాల నుంచిఎంపికైన మహిళలకు ఇంటింటా చెత్త సేకరణ కు వచ్చే పాదశుద్య కార్మికులకు పొడి తడి చెత్తను ఏలా వేరు చేసి ఇవ్వాలి అనే అంశాలపై డిప్యూటీ ఎంపీడీవో దేవదాస్ శిక్షణ ఇచ్చారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిశుభ్రతను మహిళలు బాధ్యతగా భావిస్తారు పల్లెలను పరిశుభ్రంగా ఉంచడంలో వారు కీలకపాత్ర పోషించేలా ప్రభుత్వం డ్వాక్రా సంఘాల నుంచి ఎంపిక చేసిందన్నారు. ఎంపికైన సభ్యరాలు గ్రామంలో ఇళ్ల వద్దకు వెళ్లి తడి పొడి చెత్తను ఏ విధంగా వేరు చేయాలి పాదశు ద్ధ కార్మికులకు ఎలా ఇవ్వాలో వివిధ దశలో ప్రజలకు అవగాహన కల్పించాలి. గ్రామాల్లో చెత్త సేకరణను తరచు పర్యవే చించాలన్నారు. గ్రామమంతా పరిశు భ్రంగా ఉంచేలా మహిళల్లో చైతన్యం తీసుకొచ్చినందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎల్లప్ప, సర్పంచ్ పరమేశ్వర, మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, టిడిపి నాయకుడు బసప్ప, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు

విశాలాంధ్ర బ్యూరో, శ్రీ సత్యసాయి : తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ తోపాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. కార్యక్రమంలో మొత్తం 243 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

ఆర్డీటీపై కేంద్ర ప్రభుత్వంకు కక్ష ఎందుకో?

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని గాంధీ చౌక్ నుండి మండల తహసిల్దార్ కార్యాలయం వరకు సోమవారం ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆర్డిటిని కాపాడాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ కిరణ్, ఆర్ఎస్పి పార్టీ జిల్లా కార్యదర్శి ఏ శ్రీనివాసులు, ఆల్ ఇండియా బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు హరికుమార్, ఎమ్మెస్ ఎఫ్. రవికుమార్, దళిత సమైక్య నాయకులు నారాయణ, ఎంఐఎం పార్టీ నాయకులు మున్నా, సమాజ బాధి పార్టీ తౌసిప్, బీఎస్పీ పార్టీ శ్రీరాములు, మహేష్, ఏపీ ఆర్ ఎస్ పార్టీ నౌషాద్, ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు సాకే హరి, జలసాధన నాయకులు వెంకట్రామిరెడ్డి, గంగిరెడ్డి, ఇందాద్, లాయర్. ఖలీఫా, ఊటుక్కూరు నరసింహమూర్తి, హనుమంతరాయప్ప, జమీల్ ఎర్రగుంట్ల రాము, జియా, విద్యార్థులు వివిధ గ్రామాల నుండి ఆర్డిటి లబ్ధిదారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆర్డిటిని కాపాడాలి అంటూ నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, ఉమ్మడి అనంతపురం జిల్లాకు 1969లో ఫెరర్ వారి సతీమణి అన్నా పెరర్ ఇక్కడ వచ్చి అనేక సేవలు అందించారు. ఏపీ తెలంగాణ రాష్ట్రాల్లో 3891 గ్రామాలలో పేద ప్రజలకు అనేక సేవలు అందించారని కొనియాడారు.

స్తంభాలు తొలగించి రస్తా చూపించండి

విశాలాంధ్ర - రాప్తాడు : జాతీయ రహదారి నుంచి రాప్తాడు, ప్రసన్నా యపల్లి రైతులు తరతరాల నుంచి రాప్తాడు చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న దాదాపు 300 ఎకరాలకు పూర్వం నుంచి రస్తా ఉందని, అయితే ప్రస్తుతం 300 సర్వే నెంబర్‌లోని విడుగూరు వెంకటరాముడు, విడుగూరు నారా యణమ్మ అనే రైతులు రహదారి తమదేనంటూ దారికి అడ్డంగా విద్యుత్ స్తంభాలు నాటి జెసిబితో మట్టిని అడ్డుగా వేయడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని తహశీల్దార్ విజయకుమారికి రైతులు విన్నవించారు. ఈసందర్భంగా విద్యుత్తు స్తంభాలను తొలగించి రహదారిపై తవ్విన గుంతలను పూడ్చి, రైతులకు రస్తాను విడిపించాలని సోమవారం గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రైతులు రాకపోకలు సాగించేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రతిరోజు జాతీయ రహదారి నుంచి వందల సంఖ్యలో వాహనములు, ద్విచక్ర వాహనాలలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని, రహదారిని ఆక్రమించిన రైతులను విషయంపై నిలదీస్తే ఘర్షణకు వస్తున్నారని వాపోయారు. 300, 299 సర్వే నంబర్ల నుంచి పూర్వం ఉన్న దారిని చూపించాలని తహశీల్దార్ పి.విజయకుమారిని కోరారు.

గ్రామ పంచాయతీల నిధులను వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర - అగళి : గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను ఆయా గ్రామ పంచాయతీలకు వెంటనే చెల్లించేలా చూడాలని సర్పంచులు అధికారులను కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలం లోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌లు సమావేశమై ఆయా గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామా ల్లో పారిశుద్ధ్యం తాగునీరు వీధి దీపాల నిర్వహణ.డ్రైనేజీ మరమ్మత్తులు మొదలైన కార్యక్రమాలు చేపట్టామని దీనికి అప్పులు చేసి ఖర్చు చేయడం జరిగిందని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల సర్వతో ముఖాభి వృద్ధి కోసం15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసారని తెలిపారు. దీంతోపాటు పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లించవలసిన అవసరం ఉందని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఎంపీడీవో వెంటనే స్పందించి ఆయా పంచాయతీలకు మంజూ రైన 15వ ఆర్థిక సంఘం నిధులు వెంటనే చెల్లించేందుకు గ్రామపం చాయతీ గ్రామ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సర్పంచులు ముద్దరాజు, శివకుమార్, రామక్రిష్ణప్ప, సరస్వతి వెంకటస్వామిలు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ కివినతి పత్రాన్ని అందించారు. ఉన్నతాధికారులతో చర్చించి త్వరలోనే ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు చెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.

నార్పలలో కొలువుదీరిన అమ్మవారు

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని ఉద్దిబావిచేను కాలనీ యూత్ ఆధ్వర్యంలో కాలనీ వాసుల సహకారంతో సోమవారం నాలుగోసారి దసరా నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారు ఏర్పాటు చేయడం తో కాలనీలోని మహిళలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. శరన్నవరాత్రులు పూర్తి గా అమ్మవారుకు పూజా కార్యక్రమాలు చేసి గ్రామ పురవీధులు గుండా ఊరేగింపు కార్యక్ర మాన్ని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

రాజా రాజేశ్వరి దేవి అలంకారంలో పెద్దమ్మతల్లి

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లికి ఆశ్వీజ మాస శుద్ధ పాడ్యమి సోమవారం మొదటి రోజున శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారం ఉదయం సుప్రభాత సేవ గంగా స్నానం పట్టు వస్త్రాల సమర్పణ పంచామృతాభిషేకం హెూమాది కార్యక్రమాలు నైవేద్య సమర్పణ మహా మంగళహారతి శాస్త్రోపవేతంగా వేద పండితుల సమక్షంలో పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు దాదాపుగా 600మందికి పైగా భక్తులు పెద్దమ్మ తల్లిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. జై పెద్దమ్మతల్లి అని నినాదాలతో ఆలయ అంగనమంతా మారు మోగింది. సాయంత్రం కుంకుమార్చన మణిద్వీప వర్ణన భక్తి పాటలతో భజన కార్యక్రమం పంచహారతులు తీర్థ ప్రసాదాలు పంపిణీ పెద్దమ్మ తల్లి ఆలయ వృద్ధి కమిటీ వారు తెలియజేశారు. నవరాత్రుల్లో మొదటి రోజున పెద్దమ్మ తల్లికి 21 కేజీల కంచు గంట తయారు చేయించారు.

భక్తిశ్రద్ధలతో 'జల్దీ బిందెపూజ'

విశాలాంధ్ర - ఉరవకొండ: మండలంలోని బూదగవి గ్రామంలో వెలసిన 'శ్రీ గౌర సంద్ర మారెమ్మ దేవి' అమ్మవారి ఉత్సవాలు సోమ వారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తెల్లవారుజాము నుండే అమ్మవారి మూల విరాట్‌కు పంచామృతాభిషేకాలు, ఆకు పూజ తదితర ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు రాము, అర్చకులు దేవరాజు ఆధ్వర్యంలో అమ్మవారి అభిషేకం కోసం పట్టణంలో రాములమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి మేళతాలల మధ్య పవిత్ర గంగా జలాలను ('జల్దీ బిందె పూజ') బూదగవి తీసుకొచ్చారు. అమ్మవారి ఆలయం చుట్టూ ఊరేగించారు . ఈ సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూదగవి గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.